www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 30 సెప్టెంబర్ 2025

డ్రెయినేజీని శుభ్రపరిచిన సిబ్బంది

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - జగ్గంపేట

అధ్వానంగా సర్వీస్ రోడ్డు డ్రెయినేజీ అనే శీర్షికన సోమవారం ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన వార్తకు హైవే అధికారులు స్పందించారు. ఫ్లయ్‌ఓవర్ పక్కనే సర్వీస్ రోడ్డును ఆనుకుని ఉన్న డ్రైనేజీని శుభ్రం చేసి మురికి నీరు పోయేలా చేశారు. ప్రస్తుతానికి నీరు పోయే మార్గం ఏర్పాటు చేసి హైవే అధికారులు ప్రజా సమస్యను పరిష్కరించారు. ఈ డ్రైనేజీ కృష్ణవేణి సెంటర్ పెద్ద కాలువ నుంచి అండర్ పాస్ బ్రిడ్జికి చేరువలో ఉన్న పెద్ద కాలువ వరకూ డ్రైనేజీలో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగిస్తే ఈ సమస్య పూర్తిగా తొలగుతుందని స్థానికులు అంటున్నారు.

చేయూత లేని చేనేత

- కూలీలుగా చేనేత కార్మికులు
- పండగ వేళ వస్త్ర దుకాణాల వెలవెల
- పట్టించుకోని కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

తింటే గారెలు తినాలి.. స్త్రీలు కడితే ఉప్పాడ చేనేత చీరనే కట్టాలని అనేది ఒకప్పటి మాట.. ఇప్పుడు పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. కొనుగోలుదారులు లేక చేనేత వస్త్ర దుకాణాలు వెలవెలబోతున్నాయి. రోజూ రూ.కోట్లలో లావాదేవీలు జరిపే వస్త్ర దుకాణాలు విక్రయాల్లేక యజమానులు లబోదిబోమంటున్నారు. దీంతో చేనేత కార్మికులు తయారు చేసిన చీరలను మాస్టర్ వీవర్స్ కొనుగోలు చేయకపోవడంతో చేనేత చితికిపోయింది. దీంతో చేనేత కార్మికుల కుటుంబాల పోషణ కోసం కూలీలుగా మారుతున్నారు. పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం ఉప్పాడకు పేరు తెచ్చిన జాంధానీ చీరలు రాష్ట్ర, దేశ, ఇతర దేశాల వారికి ఉప్పాడ చీరలు తెలియని వారు లేరు కొత్తపల్లి, ఉప్పాడలో సుమారు 70 పైబడి చిన్న పెద్ద వస్త్ర దుకాణాలు ఉన్నాయి. రెండు సంవత్సరాలు వరకూ కళకళలాడుతున్న వస్త్ర దుకాణాలు ఇప్పుడు రోజురోజుకూ కొనుగోలుదారులు లేకపోవడంతో పట్టు చేనేత పరిశ్రమ దిగజారి పోతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేనేత చీరల దుకాణాలు నిర్వహణే కష్టతరంగా మారిందని యజమానులు తెలుపుతున్నారు.

కొనుగోలుదారు లేక వెలవెలబోతున్న జాంధాన్ని చీరల దుకాణం

దసరా పండుగ సమీపిస్తున్నా కొనుగోలుదారుల కోసం ఎదురుచూపులు చూడవలసిన పరిస్థితి ఉంది. గతంలో రూ.కోట్లలో లావాదేవీలు జరిగే ఉప్పాడ చీరలకు ఇప్పుడు కష్టకాలం రావడంతో చేనేత కార్మికులకు పనుల్లేక ఇతర పనుల్లో కూలీలుగా వెళ్తున్నారు. మండలంలో ఉప్పాడ, కొత్తపల్లి, కుతుకుడిమిల్లి, వాకతిప్ప, అమీనాబాద్, మూలపేట తోపాటు జిల్లాలో దుళ్ల, కడియం, తాడిపర్తి, గొల్లప్రోలు, ధర్మవరం, ఏడిద, వీరవరం, పట్టులంక, అంగర, పెద్దాపురం తదితర గ్రామాల్లో ఉన్న సుమారు 40 వేల మంది పైబడి పట్టు చేనేత పరిశ్రమపై జీవనం సాగించేవారు. ఇప్పుడా పరిస్థితి లేకపోవడంతో చేనేత కార్మికులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రభుత్వ సహాయ సహకారాలు అందకపోవడం, మరోపక్క పట్టు రేటు విపరీతంగా పెరిగిపోవడంతో చీరలు తయారు చేసినా విక్రయాలు జరగక, అటు మాస్టర్ వీవర్స్ కొనుగోలు చేయకపోవడంతో ఎన్నో సంవత్సరాల నుండి నమ్ముకుని వస్తున్న చేతి వృత్తిని వదులుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు.

పడుగుల్లేక టీ కొట్టు పెట్టుకున్నా

ఉప్పాడ చీరల వ్యాపారం తగ్గడంతో మాస్టర్ వీవర్స్ పడుగులు ఇవ్వడం మానేశారు. దీంతో చేనేత వృత్తిని వదులుకొని చిన్న టీ కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

- దున్న సత్యనారాయణ, చేనేత కార్మికుడు, కుతుకుడుమిల్లి.

కిళ్లీ కొట్టు పెట్టుకుని జీవిస్తున్నా

చేనేత పనులు లేకపోవడంతో కిళ్లీ కొట్టు పెట్టుకుని ప్రస్తుతం జీవనం సాగిస్తున్నాను. కొన్ని సంవత్సరాలుగా నేత వృత్తినే నమ్ముకున్న మాకు ఉప్పాడ చీరకు డిమాండ్ తగ్గడంతో పనులు ఉండటం లేదు. దీంతో కుటుంబ సభ్యులను పోషించుకోవడానికి వేరే పనులు వేపు వెళ్ళవలసి వచ్చింది.

-రాజాపతుల స్వామి, కొత్తపల్లి చేనేత కార్మికుడు.

ప్రభుత్వ పెన్షన్‌తో బతుకుతున్నా

10 ఏళ్లుగా నేత నేసుకుని పిల్లలకు చదువు చెప్పించాను. కానీ ప్రస్తుత పరిస్థితి భిన్నంగా ఉంది. నేత పనుల్లేక ప్రభుత్వం అందిస్తున్న రూ.4000 పెన్షన్‌తోనే బతుకు బండిని నడుపుతున్నా. నిండుకుండలా ఉన్న ఉప్పాడ చీరలు కొనుగోలుదారులు లేకపోవడంతో గ్రామాలు వెలవెలబోతున్నాయి. గతంలో రాష్ట్ర నలుమూలల నుంచీ ఉప్పాడ వచ్చి చీరలను కొనుగోలు చేసేవారు. దీంతో చేనేత పరిశ్రమ బాగుండేది. మళ్లీ పూర్వపు రోజులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

- దండా వెంకటరమణ, కొత్తపల్లి చేనేత కార్మికుడు.

పని గంటల పెంపు తీర్మానం రద్దు చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

కార్మికుల పని గంటలు పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీ చేసిన తీర్మానం రద్దు చేయాలని, ఏ రంగంలో పని చేసే కార్మికులకైనా కనీస వేతనం నెలకు రూ.26,000 అమలు చేయాలని జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు సిహెచ్.విజయ్ కుమార్, రాజ్ తలుపులమ్మ మాట్లాడారు. ఎన్నికల ముందు కూటమి నేతల హామీలు చూసి జీతాలు పెరుగుతాయని, కార్మికుల బతుకులు బాగు పడతాయని ఎంతగానో ఆశించామన్నారు. జీతాలు సరిపోక ఒక డ్యూటీ అయిన తరువాత మరొక వృత్తి చేసుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. తాజాగా ప్రభుత్వమే 10 నుండి 13 గంటలు పని చేయాలని తీర్మానం చేస్తే ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. మహిళలకు పని ప్రదేశాల్లో పగటి పూటే భద్రత లేని పరిస్థితుల్లో రాత్రి పూట పని చేయించుకోవచ్చని తీర్మానం చాలా దారుణం అన్నారు. షెడ్యూల్ పరిశ్రమల్లో 15 ఏళ్లుగా వేతనాల సవరణ జరగలేదన్నారు. 8 గంటల పని విధానం కార్మికుల త్యాగాలతో వచ్చిందన్నారు. ప్రభుత్వం చేసిన తీర్మానం రద్దు చేయాలని లేనిపక్షంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. ఏ రంగంలో పని చేసే కార్మికులకైనా కనీస వేతనం నెలకు రూ.26,000 అమలు చేయాలన్నారు. ఎన్నికల ముందు శానిటేషన్ వర్కర్స్‌కు ఇచ్చిన హామీలను మంత్రి పవన్ కళ్యాణ్ మాటలు అమలు చేసి చూపాలన్నారు. జిజిహెచ్ మాతా శిశు విగ్రహం వద్ద నుండి ప్రారంభమైన ప్రదర్శన జిల్లా పరిషత్ సెంటర్ మీదుగా మరలా జిజిహెచ్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మేడిశెట్టి వెంకటరమణ, నగర కో కన్వీనర్ పలివెల వీరబాబు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు జె.శేషు, ఆర్.రమేష్, ఎస్.వాసు, బి.కృష్ణవేణి, మీసాల కుమారి, జి.రమణమ్మ, వివిఎన్.కుమార్, ఎం.రవి పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న జిజిహెచ్ శానిటేషన్ వర్కర్స్

అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాకినాడ

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ షాన్ మోహన్, జెసి రాహుల్ మీనా, డిఆర్ఒ జె.వెంకట్రావు, ట్రైనీ కలెక్టర్ మనీషా, బిసి కార్పొరేషన్ ఇడి శ్రీనివాసు, సిపిఒ పి.త్రినాథ్, డిపిఒ రవికుమార్, జిజిహెచ్ ఎస్‌డిసి ఎన్.శ్రీధర్‌తో కలిసి హాజరై ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగు పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్‌కు పంపిస్తామని ఆయన తెలిపారు. అర్జీల నమోదు, వాటి స్థితికి సంబంధించిన సమాచారం కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 1100కు నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్ సగిలి

అపోలో ఆధ్వర్యంలో వాక్‌థాన్

ప్రజాశక్తి-కాకినాడ

వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కాకినాడ అపోలో హాస్పిటల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన వాక్‌థాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్‌పి బిందు మాధవ్ పాల్గొన్నారు. హాస్పిటల్ వద్ద నుంచి మెయిన్ రోడ్డు వరకూ వాక్‌థాన్ కొనసాగింది. హార్ట్ ఎటాక్ సంభవించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్య సాయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సమయాల్లో హార్ట్ ఎటాక్ ఏ వయసు వారికైనా సంభవిస్తుందని, రోజూ వ్యాయామం, పౌష్టికాహారం తీసుకోవడం, క్రమంతప్పక వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా హార్ట్ ఎటాక్ నుండి ప్రాణాపాయం జరగకుండా కాపాడుకోవచ్చన్నారు. హార్ట్ ఎటాక్ సంభవించే సమయంలో సరైన వైద్య సహాయం పొందటం ద్వారా మరణాల శాతం తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్టులు తంగెళ్ల వెంకటేశ్వరరావు, గొల్లపల్లి సాజిత్ కిషన్, ప్రశాంతి, మార్కెటింగ్ హెడ్ అంజిబాబు, డిప్యూటీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ షారుణ్, లయన్స్ క్లబ్ గ్లోబల్ సెక్రెటరీ మెట్ట రాధ, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎంఎల్‌సి ఆర్వి, శ్రీకారం సెక్రెటరీ వినీత రెడ్డి, బిఎన్ఐ డైరెక్టర్ శ్రీకర కంద పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు 3 నుంచి శిక్షణ

ప్రజాశక్తి-కాకినాడ

డిఎస్‌సిలో ఎంపికైన నూతన ఉపాధ్యాయులకు వచ్చే నెల 3 నుంచి 10వ తేదీ వరకూ ఇండక్షన్ ట్రైనింగ్ నిర్వహిస్తున్నట్టు డిఇఒ పి.రమేష్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. శిక్షణకు సంబంధించి ఎవరికీ ఏవిధమైన మినహాయింపు లేదని, శిక్షణ పూర్తయిన తర్వాత మాత్రమే పాఠశాలల్లో పోస్టింగ్ ఉత్తర్వులు ఇస్తారని తెలిపారు. కావున ఎంపికైన ఉపాధ్యాయులు శిక్షణకు గైర్హాజరు కావద్దని సూచించారు. శిక్షణకు హాజరయ్యే ఉపాధ్యాయులు వారి దైనందిన అవసరాలకు సరిపడే అన్ని వస్తువులను వారి వెంట తెచ్చుకోవాలని సూచించారు.

కలెక్టర్‌ను కలిసిన సిరిల్

ఉద్యాన అధికారిగా టివి.సిరిల్

ప్రజాశక్తి-కాకినాడ

ఉద్యాన శాఖ జిల్లా అధికారిగా టివి.సిరిల్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటివరకూ కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ అధికారిగా పని చేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా కాకినాడ జిల్లా ఉద్యాన అధికారి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మర్యాదపూర్వకంగా కలిసి మొక్కని అందించారు.

కార్టూ'నిజం'



భగత్‌సింగ్, జాషువాకు ఘన నివాళి

ప్రజాశక్తి-కాకినాడ

స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్ సింగ్, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రాజా ట్యాంక్ వివేకానంద పార్క్ మెయిన్ గేటు వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి జి.ప్రభాకర్ వర్మ భగత్ సింగ్ చిత్రపటానికి, మహిళా నేతలు కె.నాగజ్యోతి, సిహెచ్.వేణు జాషువా చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర చరిత్ర పరిశోధనా సంస్థ కార్యదర్శి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ 23 ఏళ్ల వయసులో భారత స్వాతంత్ర్యం కోసం ఉరికంబం ఎక్కిన భగత్ సింగ్ స్ఫూర్తి ఎన్ని తరాలైనా కొనసాగుతూనే ఉంటుందన్నారు. ప్రభాకర్ వర్మ, రామేశ్వరరావుతో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జన విజ్ఞాన వేదిక నాయకులు సిహెచ్.సతీష్ తదితరులు మాట్లాడారు. భగత్ సింగ్ జాషువా జీవిత విశేషాలను తెలిపారు. జాషువా ఎన్నో అవమానాలను, వివక్షలను దాటుకుని ప్రఖ్యాతిగాంచిన కవిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. మహనీయుల స్ఫూర్తితో నేటితరం అభ్యుదయ మార్గంలో పయనించాలని ప్రజాసంఘాలు పిలుపునిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పలివెల వీరబాబు, మలకా వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ, ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్.అమృత, విద్య, పోర్ట్ యూనియన్ నాయకులు నాగాబత్తుల సూర్యనారాయణ, జిజిహెచ్ మెస్ వర్కర్స్ యూనియన్ నాయకులు అనపర్తి ఏడుకొండలు, ఆశా వర్కర్ సీనియర్ నాయకురాలు ఎం.నాగలక్ష్మి, కె.సూర్య పాల్గొన్నారు.

భగత్ సింగ్, గుర్రం జాషువాకు నివాళులు అర్పిస్తున్న నేతలు

అధికారుల తీరుపై కౌన్సిలర్ల ధ్వజం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణంలో వార్డుల్లో అభివృద్ధి పనులు, పనులు చేపడుతున్న అధికారుల తీరుపై పలువురు కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. పెద్దాపురం పురపాలక సంఘం సాధారణ సమావేశం ఇన్‌ఛార్జి ఛైర్మన్ నెక్కంటి సాయి ప్రసాద్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఒకే పార్టీకి కొమ్ము కాస్తున్నారన్నారు. ఒక పార్టీకి సంబంధించిన వారి ఇంటిగోడ పోతుందని రోడ్డును డ్రైనును కుదిరించడం ఎంతవరకు సమంజసమని మున్సిపల్ కమిషనర్‌ను ప్రశ్నించారు. ఆ విషయంపై ఒకటో వార్డు కౌన్సిలర్ రాఘవ అధికారుల తీరుపై ధ్వజమెత్తారు. ఎజెండాలో భాగంగా మంచినీటి బోర్లు రిపేరులు, ఏర్పాటుపై 21వ వార్డు కౌన్సిలర్ గోకాడ అప్పారావు అధికారులను ప్రశ్నించారు. తమ వార్డులో ఎలాంటి పనులూ జరగడం లేదని 27వ వార్డు కౌన్సిలర్ కనకదుర్గ ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు మెటీరియల్ ఏర్పాటు చేసి పనులు చేపట్టడం లేదన్నారు. 7వ వార్డు కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణపై వచ్చిన యంత్రాలు, వాహనాలను ఉపయోగించకుండా ఏళ్ల తరబడి ప్రక్కన పెట్టడంతో అవి పాడవుతున్నందున వాటికి రిపేర్లు చేసి వినియోగించాలని కోరారు.

అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు



జనరేటర్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ భూమి పూజ

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలం గాడిమొగ పంచాయతీ పరిధిలో పంచాయితీ నిధులు రూ.కోటి 26 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గాడిమొగ కుళాయి ట్యాంకు వద్ద రూ 7:50 లక్షలతో ఏర్పాటు చేసిన జనరేటర్‌ను ఆన్ చేసి ఎంఎల్ఎ ప్రారంభించారు. గ్రామంలో పంచాయితీలో పలుచోట్ల సిసి రోడ్లు, డ్రెయిన్లు, గ్రావెల్ రోడ్లు నిర్మాణం చేయనున్నట్టు సర్పంచ్ కామాడి గోవలక్ష్మి తెలిపారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఎల్ఎ అధికారులకు సూచించారు. గాడిమొగ, పెదవలసల, లక్ష్మీపతిపురం, చినవలసలలో అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ శంకుస్థాపన చేశారు. డిఇ శ్రీనివాస్, కార్యదర్శి రమణమ్మ, కామాడి మాతరాజు, వనమాడి నూకరాజు, సంగాడి కామేశ్వరరావు, మల్లాడి వరదరాజు, పెసింగి నాగబాబు, అంగాడి తాతారావు, పెసింగి ఈశ్వరరావు, టిడిపి కూటమి నాయకులు ధూళిపూడి వెంకటరమణ, నడింపల్లి వినోద్, గంగ సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో బిఎంపిల పాత్ర కీలకం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో బిఎంపి వైద్యుల పాత్ర ఎంతో కీలకమైనదని కాకినాడ మెడ్ వే సంజీవిని హాస్పిటల్ వైద్యులు డాక్టర్ మణికుమార్ అన్నారు. స్థానిక శుభ రెసిడెన్సీలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగిని కాపాడేందుకు ప్రాథమిక చికిత్స ఎంతో దోహదం చేస్తుందన్నారు. డాక్టర్ నజీముద్దీన్ మాట్లాడుతూ వాతావరణ మార్పులతో సంభవించే డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా వంటి వ్యాధులను గుర్తించి ప్రాథమిక చికిత్స నిర్వహించి పెద్ద ఆసుపత్రికి పంపించాలని కోరారు. ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి సిరికి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇటీవల శాసనసభలో ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్ గ్రామీణ వైద్యుల సమస్యలపై చర్చించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యక్షుడు పి.బెన్నిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామీణ వైద్యులందరూ సమస్యల పరిష్కారానికి ఒక తాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సలహాదారు ఆర్.శ్యామ్ కుమార్, సహాయ కార్యదర్శి బి.నరసింహమూర్తి, ఎంఎల్ఎన్.జనార్ధన్, కాకినాడ జిల్లా గౌరవ అధ్యక్షులు పి.లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు ఎ.తమ్మారావు, పెబ్బిలి అప్పారావు, జె.సతీష్ గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

జిఎస్‌టిపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఒ సెలట్ రాజు

తగ్గిన జిఎస్‌టిపై మహిళకు అవగాహన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు, దుర్గాడ గ్రామాల్లో తగ్గిన జిఎస్‌టి స్లాబ్‌లపై మహిళా సంఘాలకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చేబ్రోలులోని మహిళా సమాఖ్యలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిడిఒ సెలెట్ రాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి స్లాబ్ రేట్లు తగ్గించడం ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు నిత్యవసర గృహ అవసర వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. పన్నులు తగ్గడం ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, అన్ని రకాల వస్తువులపై ధరలు తగ్గడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు నెలవారీ ఖర్చు తగ్గుతుందని, మిగిలిన సేవింగ్స్ ఉపయోగించుకోవాలని సూచించారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సన్యాసిరావు పంచాయతీ కార్యదర్శి రాజు, సిసిలు నాయుడు వెంకటరమణ, రాజకుమారి పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రజాశక్తి-కాకినాడ

అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. కచేరిపేటలోని సంఘం కార్యాలయంలో కెపి నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్‌కుమార్, కెవివి.సత్యనారాయణ మాట్లాడుతూ 10 గంటల పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దుచేయాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్‌సిని తక్షణం ప్రభుత్వం ప్రకటించాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్‌సి స్కేల్ ప్రకారం వేతనాలు అమలు కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పోరాడతామన్నారు. యుపిహెచ్‌సి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా, రాష్ట్ర అధికారులను కలిసి వినతిపత్రం అందిస్తామని, ప్రభుత్వం, అధికారులు స్పందించకపోతే పోరాటాలకు ఉద్యోగులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షునిగా దువ్వా శేషాబాబ్జి, జిల్లా అధ్యక్షునిగా కెపి.నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వివి.సత్యన్నారాయణ, కోశాధికారిగా డి.రాజారావు, సహ కోశాధికారిగా సిహెచ్ఎస్ఆర్ఎస్.నాయుడు, వర్కింగ్ ఉమెన్ అధ్యక్షురాలిగా బి.సౌజన్యలక్ష్మి, కార్యనిర్వాహక అధ్యక్షులుగా ఎం.సతీష్ కుమార్‌ను ఎన్నుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సత్యన్నారాయణ

మరిడమ్మ ఆలయంలో ఎంఎల్ఎ పూజలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం గ్రామ దేవత శ్రీమరిడమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం సరస్వతీదేవి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలో కార్యనిర్వహణ అధికారి కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు. ఈ పూజల్లో ముఖ్యఅతిథిగా ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రాజాసూరిబాబురాజు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో పలువురు చేరిక

ప్రజాశక్తి- పెద్దాపురం

జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి ఆధ్వర్యంలో పలువురు నాయకులు, వ్యాపారులు పార్టీలో చేరారు. వ్యాపారవేత్త జల్లూరి వీర్రాజు, ధరణికోట యోహాను తమ అనుచరులతో ఎంఎల్‌సి పిడుగు హరిప్రసాద్ సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సభలో మాట్లాడుతున్న కూటమి నాయకులు

ఆనూరులో మహిళలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆనూరు గ్రామంలో స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు సింగన్న, అరవింద్ కుమార్, తలాటి నాగబాబు, ఎస్ఆర్‌కె.నాయుడు, నూకతట్టు సోంబాబు, కొల్లి వెంకన్న పాల్గొన్నారు. తొలుత స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శిభిరానికి వచ్చిన 200 మంది ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ప్రజలకు అవసరమైన మందులను, టీబి రోగులకు పోషకాహార కిట్టులను నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

భవనం పైనుంచి జారి పడి కార్మికుడు మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

కూలి పనికి వెళ్లి పెయింటింగ్ పని చేస్తూ ప్రమాదవశాత్తు భవనం పైనుంచి జారిపడి పెయింటింగ్ కార్మికుడు అరవ అరుణ్ కుమార్(37) మృతి చెందాడు. సామర్లకోట పెన్షన్ లైన్‌కు చెందిన అరవ అరుణ్ కుమార్ సోమవారం జయలక్ష్మి థియేటర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న రెండంతస్తుల భవనానికి తాడుపై వేలాడుతూ పెయింట్లు వేస్తుండగా తాడు జారిపోవడంతో కిందపడగా తలకు బలమైన గాయాలయ్యాయి. దీంతో అతడిని సామర్లకోట ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. మృతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. కార్మికుడు పెయింట్ వేస్తుండగా విద్యుత్ సర్వీస్ వైర్ తగలడంతో ప్రమాదవశాత్తు జారి పడినట్టు మరో కథనం వినిపిస్తోంది. నిరుపేద అయిన అరుణ్ కుమార్ కుటుంబానికి న్యాయం చెయ్యాలని భార్య, బంధువులు ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు.

గంజాయి రవాణా కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి-కాకినాడ

గంజాయి రవాణా కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్టు ఎస్‌పి బిందు మాధవ్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడారు. విశాఖ నుంచి రాజమహేంద్రవరం వైపు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిని కృష్ణవరం టోల్ ప్లాజా వద్ద అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.20 లక్షల విలువైన 350 గంజాయి ప్యాకెట్లు, రూ.10 లక్షల విలువైన ఇన్నోవా కారు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కేసులో ఏడుగురు ఉండగా ఇద్దరు మహిళలు, ఒక వ్యక్తిని అరెస్ట్ చేశామన్నారు. మిగిలిన వారు ఇతర రాష్ట్రాలలో ఉన్నారని, ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి వారిని కూడా అరెస్టు చేస్తామని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కొవ్వూరు

పట్టణంలో శ్రీనివాసపురం పెట్రోల్ బంక్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి మోటార్ సైకిల్‌పై వెళుతున్న మట్టా ఆనంద్(30) అనే వ్యక్తిని కారు ఢీకొట్టడంతో దుర్మరణం పాలయ్యారు. శ్రీనివాసపురం టౌన్‌లో నుంచి మోటార్ సైకిల్‌పై రోడ్డుపైకి వస్తున్న సమయంలో కారు ఢీకొట్టింది. తీవ్ర గాయాలు పాలైన అతన్ని స్థానికులు అంబులెన్స్‌లో రాజమహేంద్రవరంలో ప్రయివేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు పట్టణ సిఐ పి.విశ్వం తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఆయన తెలిపారు

దాడి కేసులో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం వద్ద ఒక వ్యక్తిపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసిన సంఘటనలో ఇద్దరిని అరెస్టు చేసినట్టు సిఐ జి.శ్రీనివాస్ తెలిపారు. ఆ ప్రకటనలో ఈ నెల 22న ఉదయం శ్రీపాద శ్రీ వల్లభ గుడి వద్ద ఆటో స్టాండ్‌లోని ఆటో డ్రైవర్ల సభ్యత్వం విషయంలో దవులూరి గంగరాజుపై దవులూరి లచ్చబాబు, దవులూరి రాంబాబు, అతని కుమారుడు కలిసి దాడి చేశారు. ఈ సంఘటనపై పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కేసులో ముగ్గురినీ అరెస్టు చేసి కోర్ట్‌లో హాజరు పరిచినట్టు తెలిపారు.

ఆసుపత్రికి ఫ్యాన్‌ల అందజేత

ప్రజాశక్తి-గండేపల్లి

జెడ్.రాగంపేట ప్రభుత్వాసుపత్రికి టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ 6 ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఆసుపత్రి భవనానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా రోగులను అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌విఎస్.అప్పలరాజు, టిడిపి మండల అధ్యక్షుడు జీను మణి బాబు, అడబాల వెంకటేశ్వర, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ పాండ్రంకి రాంబాబు, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ బొడ్డేటి సుమన్, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, వీర రాఘవులు, పీలా మహేష్, కష్ణవరం సుబ్బు పాల్గొన్నారు

డిఎస్‌సి విజేత రాజబాబుకు సత్కారం

ప్రజాశక్తి -కరప

కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డిఎస్‌సి-2025 పరీక్షల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉద్యోగం సాధించిన గుర్రాల రాజబాబును సోమవారం ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన తండ్రి పడిన కష్టాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగ లక్ష్యంగా సన్నద్ధమయ్యానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యోగులు మారెళ్ల సర్వేశ్వరరావు, మారెళ్ల రాఘవులు, గుబ్బల రాంబాబు, పేరెళ్ల చంద్రరావు, బొమ్మతి ఏసురత్నం, కోరం జాన్సన్, మారెళ్ళ శ్రీధర్, ఐ.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సిసితో క్రమశిక్షణ

ప్రజాశక్తి - రాజానగరం

యువతను క్రమశిక్షణ కలిగిన వ్యక్తులుగా, బాధ్యత గల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఎన్‌సిసి కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలంలో దివాన్ చెరువు శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో నిర్వహిస్తున్న ఎన్‌సిసి జాతీయ సమైక్యత శిబిరానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచి జాతీయ సమైక్యతను పెంపొందించుకొని సోదర భావంతో మెలగాలని కేడెట్లకు సూచించారు. దేశంలోని అన్ని ప్రాంతాలు, విభిన్న సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలన్నారు. పాఠశాల, కళాశాల స్థాయిలో విద్యార్థులు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ తదితర దేశరక్షణకు సంబంధించిన సర్వీస్ లలో శిక్షణ అందజేస్తుందన్నారు.

ఆయుష్మాన్ కేంద్రంలో తనిఖీలు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం పిహెచ్‌సి పరిధిలోని నాగంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో సోమవారం నేషనల్ క్వాలిటీ అష్యురెన్స్ స్టాండర్డ్స్ బృందం వర్చువల్‌గా తనిఖీ నిర్వహించింది. ఈ తనిఖీలో ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, అవసరమైన పరికరాలు, వాటి నిర్వహణపై పరిశీలన జరిపింది. ఈ సందర్భంగా కార్యక్రమ పర్యవేక్షణాధికారి, తూర్పు గోదావరి జిల్లా నాక్వాస్ కన్సల్టెంట్ డాక్టర్ ఎస్.సుధ మాట్లాడారు.

నిరసనలో పాల్గొన్న ప్రజలు, సిఐటియు నాయకులు

డ్రగ్ పరిశ్రమ అనుమతులు రద్దు చేయాలి

ప్రజాశక్తి-కోటనందూరు

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజ్యపేటలో బల్క్ డ్రగ్ పరిశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు తక్షణమే రద్దు చేయాలని సిఐటియు కోటనందూరు మండల కార్యదర్శి ఎస్‌కె.పద్మ, తుని మండల కార్యదర్శి నక్కల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పరిశ్రమకు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక ప్రజలు చేస్తున్న నిరసనలో సోమవారం వారు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, పద్మ, మాట్లాడుతూ 16 రోజులుగా నిరసన చేపట్టినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం హాస్యాస్పదమని అన్నారు. ప్రమాదకర, అతి కాలుష్యకరమైన బల్క్ డ్రగ్ పరిశ్రమ వల్ల మత్స్య సంపదకు హాని కలుగుతుందని, పరిశ్రమ వ్యర్థాల వల్ల మత్స్య సంపద నాశనం అయిపోతుందని, గాలి, నీళ్ళు, సహజ సంపద కలుషితం అవుతాయని అన్నారు. పరిశ్రమ నిర్మాణాన్ని అనుమతులు రద్దు చేసే వరకు పోరాటం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

వైసిపి డిజిటల్ బుక్ కోడ్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక వైసిపి కార్యాలయంలో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్‌ను సోమవారం పార్టీ నాయకులు ఆవిష్కరించారు. అన్యాయానికి గురవుతున్న కార్యకర్తలను గుర్తించేందుకు పార్టీ క్యూ అర్ కోడ్ ఏర్పాటు చేసినట్టు పార్టీ మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సోషల్ మీడియా యాక్టివిస్టులపై, పార్టీ సానుభూతిపరులపై, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతోందన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చాక కేసుల్లో నష్టపోయిన వారిని, అన్యాయానికి గురైన వారిని గుర్తించేందుకు పార్టీ అధ్యక్షుడు జగన్ క్యూర్‌ఆర్ కోడ్ ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మన్యంవారిపాలెం సర్పంచ్ పోట్రు వీర్రాజు, వైసిపి నాయకులు భూమాడ గణపతి రావు, కరుటూరి వీర్రాజు,

క్యూర్ ఆర్ కోడ్ ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

వరుపుల సూరిబాబు, గుర్రం మహాలక్ష్మి, కాపవరపు ప్రసాద్, తిరుమల రాజు కృష్ణంరాజు, గాది కృష్ణ, వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వయోజన విద్యతో సమాజంలో మార్పు

ప్రజాశక్తి - సామర్లకోట

విద్య లేని వయోజనులు విద్యావంతులైతే సమాజం అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ కమిషనర్ అనిశెట్టి శ్రీవిద్య అన్నారు. సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో సోమవారం 'ఉల్లాస్' కేంద్రాన్ని కమిషనర్ శ్రీవిద్య ప్రారంభించారు. వయోజన విద్యా శాఖ నుంచి గణాంక అధికారి సునీల్ ఆనందబాబు, మెప్మా సిఎంఎం సయ్యద్ హుస్సేన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం వయోజనులకు అద్భుత అవకాశం కల్పించి చదువు నేర్పుతోందన్నారు. చదువు వల్లే కుటుంబంలో, సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తుందని తెలిపారు. గణాంకాధికారి ఆనందబాబు మాట్లాడుతూ ఈ మంచి అవకాశం వయోజనులు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. రోజూ సాయంత్రం ఒక గంట

అక్షరాంధ్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీవిద్య

ఆడుతూ, పాడుతూ చదువుకోవాలని సూచించారు. అక్షరాంధ్ర వాలంటీర్ కుమారి గీత వయోజనులకు చదువు నేర్పించారు. కార్యక్రమం లో అధిక సంఖ్యలో వయోజనులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆలమూరు 'స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు సూచించారు. సోమవారం ఆలమూరు మండలంలోని మూలస్థానం అగ్రహారంలో సర్పంచ్ లంక వరప్రసాదరావు అధ్యక్షతన వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తొలుత క్యాన్సర్ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. గర్భిణులకు సీమంతం చేసి పౌష్టికాహర కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గానుగుల చిన్న, సలాది జెపి, ఆకుల సత్యనారాయణ, వెత్సా సుబ్బారావు, దొంగ భాస్కరరావు, కామిరెడ్డి గాంధీ, కార్యదర్శి సిహెచ్.వీరమాత, వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** మండలంలోని పడమర ఖండ్రిక సచివాలయం వద్ద నిర్వహించిన వైద్య శిబిరం సర్పంచ్ తిరునాతి ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగింది. జిల్లా మలేరియా అధికారి నక్కా వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ పిఎన్‌ఎస్‌డి.రత్నకుమారి, ఎంపిటిసి సభ్యులు పెద్దిరెడ్డి చంద్రావతి, స్థానిక నాయకులు కొమ్మిశెట్టి సుబ్బారావు,

ఆలమూరులో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

సాకా శ్రీనివాస్, కొమ్మిశెట్టి రాంబాబు, కవల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.నవీన్, వైద్య, అంగన్‌వాడీ, ఆశ సిబ్బంది పాల్గొన్నారు. **ఐ.పోలవరం** మండలంలోని కేశనకుర్రు పిహెచ్‌సి వద్ద వైద్య శిబిరం జరిగింది. హోమియో వైద్యులు రిషిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కలిదిండి అప్పలనరసింహారాజు ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి పిఎస్‌వి.రాజకుమార్, ఎంహెచ్‌ఇఒ వెంకటేశ్వర్లు, ఆరోగ్య పర్యవేక్షకుడు కె.రమేష్, సిహెచ్‌ఒ సబ్బతి సాయివినూత, ఇతర సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వృత్తి విద్య కోర్సులు నేర్చుకోవాలి

ప్రజాశక్తి-గొల్లప్రోలు

పట్టణంలోని ఇబిసి కాలనీలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం డ్యూటీ, వెల్‌నెస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ వృత్తి విద్యా కోర్సులు చాలా ముఖ్యమైనవని, విద్యార్థులు చదువుతోపాటు వృత్తి విద్యా కోర్సులు నేర్చుకోవాలని బ్యూటీ వెల్నెస్ కోర్సు రేపటి యువతరానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ డిజిటల్ అధికారులు డిఎస్‌ఎన్ మూర్తి, ఉమామహేశ్వరి, సయ్యద్ మాట్లాడారు విద్యార్థులు స్కిల్స్ కోర్సులపై దష్టి పెట్టాలని తద్వారా నైపుణ్యం సాధించవచ్చని తెలిపారు. ఉపాధ్యాయులు విటి.భాగ్యలక్ష్మి, ఎ.శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

రక్షావారి పేటలో సిసి రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి- తాళ్లరేవు

పంచాయతీ రక్షా వారి పేటలో రూ.3 లక్షలతో నిర్మించనున్న 66 మీటర్లు సిసి రోడ్డు నిర్మాణాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పినపోతు వీరబాబు, గంజా సూరిబాబు, పినపోతు నాగేశ్వరరావు, విత్తనాల పండు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక నెహ్రూ కాలనీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయం వద్ద సోమవారం విద్యార్థులకు ప్యాడ్స్, పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఆలయ పురోహితులు పురాణపండ సత్యనారాయణమూర్తి, హరి కుసుమాంబ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శేష సాయి శర్మ సాయంతో ప్యాడ్స్ అందించగా, గ్రామంలోని దాతల సాయంతో బాక్సులు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దేవరపల్లి మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు మారిశెట్టి వీరభద్రరావు, లొడగల త్రిమూర్తులు, రిటైర్డ్ డిఇ కుమారుడు, అధికారి పెద్దకాపు, కాలనీ వాసులు విజయభారతి సాయిరామ్, చిక్కాల లచ్చన్న పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. యల్లమిల్లికి చెందిన సుంకవిల్లి సత్యనారాయణ ఈ అన్నదానానికి సాయం అందించారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ పాల్గొని పేదలకు ఆహారాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణిబాబు, కోర్పు సాయి తేజ, హరగోపాల్, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, పీలా మహేష్, రాయి సాయి పాల్గొన్నారు.

సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాగల్లు

సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఊనగట్ల సొసైటీ సర్వసభ్య సమావేశం సొసైటీ అధ్యక్షుడు బొల్లిన శివ నాగేంద్ర అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. దీనికి ఎంఎల్‌ఎ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంఘ వార్షిక నివేదికను కార్యదర్శి కె.శ్రీనివాసరావు సభకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడారు. రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. పరస్పర సహకారంతో సొసైటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం నిడదవోలుకు చెందిన రాజేశ్వరి రామకష్ణ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా కళ్ళజోళ్లు, మందులు అందించారు.

ప్రణాళికలతో ప్రకృతి సాగు విస్తరణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ప్రణాళికతో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో వ్యవసాయ, అనుబంధ శాఖలు, డిఆర్‌డిఎ, డ్వామా, ఉద్యాన, ఎపి ఎంఐపి, పశుసంవర్ధక, మార్కెటింగ్ అధికారులు, ప్రకృతి వ్యవసాయ జిల్లా మేనేజర్‌లతో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో ఆశావహ దృక్పథం, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విస్తరణ కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళికా బద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఒక్కో నియోజకవర్గంలో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి, ప్రతి అధికారి ఒక్కో గ్రామాన్ని పర్యవేక్షించాలన్నారు. ప్రారంభ దశలో 6 గ్రామాల్లో రైతులందరూ ఆచరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఆయా ప్రాంతాల్లో ఉన్న స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులను ఎంపిక చేసి, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వినియోగించే కాషాయాలు, ద్రావణాలపై శిక్షణ ఇవ్వాలన్నారు. వారి ద్వారా రైతులకు సేంద్రియ, సహజ వనరులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు, ఎపి ఎంఐపి పీడీ ఎ.దుర్గేష్, ప్రకృతి వ్యవసాయ జిల్లా మేనేజర్ బి.తాతారావు, జిల్లా ఉద్యాన అధికారి ఎన్.మల్లికార్జునరావు, జిల్లా పశుసంవర్ధక అధికారి టి.శ్రీనివాసరావు, డ్వామా పీడీ ఎ.నాగమహేశ్వరరావు, మార్కెటింగ్ సహాయ సంచాలకులు ఎం.సునీల్ వినయ్ పాల్గొన్నారు.

సరస్వతీదేవి అలంకరణలో శ్రీఅపర్ణాదేవి

ప్రజాశక్తి-కడియం

కడియపులంక శ్రీ అపర్ణా సమేత అనంతేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా అమ్మవారి విగ్రహానికి సరస్వతీదేవిగా అలంకరించారు. ఆలయ కమిటీ చైర్మన్ మార్గాని సత్యనారాయణ, సభ్యుల పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు దేవరభట్ల శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. రెండు వేల మంది విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేశారు.

సచివాలయ స్థాయిలోనే పరిష్కరించాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం, కొవ్వూరు

సచివాలయ పరిధిలో పరిష్కరించాల్సిన సమస్యకు అక్కడే పరిష్కారం చూపాలని కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లో జరిగిన పిజిఆర్‌ఎస్‌లో జెసి మేఘస్వరూప్, డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి తదితరులతో కలిసి ఆమె పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొంత మంది అధికారులు అర్జీదారులను సంప్రదించకుండానే అర్జీలను పరిష్కారం చేసినట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విధానం సరికాదన్నారు. ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. ముగిసిన అర్జీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమం అనంతరం అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. మండల లేదా సచివాలయ స్థాయిలోనే పరిష్కరించాల్సిన సమస్యలు జిల్లా స్థాయి గ్రీవెన్స్‌కు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, రేషన్ కార్డులు వంటి సాధారణ సమస్యలు స్థానికంగానే పరిష్కరించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడిన తరువాతనే సమస్యను పరిష్కరించాలన్నారు. పరిష్కరించలేని సందర్భంలో కారణాన్ని అర్జీదారునికి తెలియజేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంపై క్రమం తప్పకుండా ఆడిట్ నిర్వహించాలని సూచించారు. అర్జీల పరిష్కారం విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు.

సూపర్ జిఎస్‌టి పోస్టర్ ఆవిష్కరణ

అనంతరం సూపర్ జిఎస్‌టి పేర ముద్రించిన పోస్టర్‌ను కలెక్టర్ కీర్తి చేకూరి ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ జిల్లా కార్యాలయాల్లో జిఎస్‌టి హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేసి సంస్కరణల తరువాత వస్తువులు, సేవల ధరల్లో వచ్చిన తగ్గింపును ప్రజలకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. జిఎస్‌టి తగ్గింపు మేలును ఇంటింటా వివరించాలన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్ 19 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నిడదవోలు, కోవూరు మున్సిపాలిటీల్లోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి కలుషితమయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో జ్వరాలు అధికంగా నమోదవుతున్న ప్రాంతాల్లో బోరు నీటిని కూడా పరీక్షించాలన్నారు. అలాగే అక్టోబర్ 1న పింఛన్లు ప్రతి లబ్దిదారుడి ఇంటికి వెళ్లి అందజేయాలన్నారు. జిల్లాలో ఈ-పంట నమోదు ఇప్పటికే 90 శాతం పూర్తయిందని, మిగిలిన వివరాల నమోదు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి భవ్యకిషోర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎంఆర్‌ఆర్.ప్రేమ్‌కుమార్, ఎస్.భాగ్యలక్ష్మి, వాణిజ్య పన్నుల జాయింట్ కమిషనర్ సుధాకర్, డిఎల్‌డిఒ ఎ.స్లీవారెడ్డి, పి.వీణాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలని అడిషనల్ కమిషనర్ పివి.రామలింగేశ్వర్ అధికారులకు సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన తొమ్మిది అర్జీలను స్వీకరించారు. వీటిలో ఇంజినీరింగ్‌కి సంబంధించి ఒకటి, టౌన్ ప్లానింగ్‌కి సంబంధించి 4, పబ్లిక్ హెల్త్‌కి సంబంధించి 2, వార్డు సచివాలయాలకు సంబంధించి రెండు అర్జీలు ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సమస్యలను వేగంగా పరిష్కరిస్తేనే అధికారులపై ప్రజలకు విశ్వాసం కలుగుతుందన్నారు. అర్జీదారుల సమస్యను ఓర్పుతో విని జవాబుదారీతనంతో సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజావల్లి, సిటీ ప్లానర్ జి.కోటయ్య, ఎంహెచ్‌ఒ వినూత్న, ఇన్‌చార్జి ఎస్‌ఇ రీటా, మేనేజర్ ఎమ్‌డి అబ్దుల్ మాలిక్, రెవెన్యూ ఆఫీసర్ సిహెచ్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు : పిజిఆర్‌ఎస్‌కు అధికారులు తప్పని సరిగా హాజరై అర్జీదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఒ రాణి సుస్మిత సూచించారు. సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో ఆమె పాల్గొని ప్రజల నుంచి అరీజలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పిజిఆర్‌ఎస్‌కు ఏడు అర్జీలు వచ్చాయని తెలిపారు. వారంలో రెండు రోజులు ఆయా ప్రభుత్వ శాఖలకు సంబంధించి జిల్లా అధికారి, డివిజన్ అధికారులతో సమావేశం నిర్వహించి అర్జీలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PALLA NOOKANAIDU, S/o MUNESWARARAO, Resident of D.No. 4-45, Dabbaladibba Street, Kattamuru (v), Peddapuram (M), Kakinada District, Andhra Pradesh. I have changed my name from **PALLA NOOKANAIDU** (Old Name) to **PALLA SAI VINAY CHARAN** (New Name). Henceforth I will be called as **PALLA SAI VINAY CHARAN** for all Purposes.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ పిఠాపురం పట్టణమునకు చెందిన పెండ్యాల వెంకట సాయిరాం తండ్రి: గోపాలకృష్ణ అను వారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ది.20-09-2025వ** తేదీన సామర్లకోట నుండి పిఠాపురం వచ్చుటకు సామర్లకోటలో షేర్ ఆటోలో ప్రయాణిస్తుండగా నా క్లయింట్ ఆధార్‌కార్డు మరియు దస్తావేజు **(నెం.5999/2019)** స్వాధీన క్రయ అగ్రిమెంటుతో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఒరిజినల్ దస్తవేజు నల్లని క్యాష్‌బ్యాగ్‌లో పెట్టి పొరబాటున ఆటోలో వదిలివేసినాడు. తదుపరి పిఠాపురం మరియు సామర్లకోటలో వాకబు చేసినప్పటికీ కూడా కనపించియుండలేదు. కావున సదరు పత్రములు ఎవరికైనా దొరికిన యెడల పిఠాపురంలో ఈ క్రింది పేర్కొన్న చిరునామా నందు అందజేసినచో తగిన పారితోషకం ఇవ్వబడును.

బి.వి.వి.ఎస్.ఎన్.రాజు
అడ్వకేట్, పిఠాపురం
సెల్. 8897698128
పిఠాపురం
ది.26-09-2025

యానాం వార్తలు

రీజెన్సీ స్కూల్లో ఘనంగా పూజలు

ప్రజాశక్తి - యానాం

దేవీ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని అమ్మవారి ఆలయాల్లో సోమవారం పూజలు నిర్వహించారు. మెట్టకూరు రీజెన్సీ ప్రైమరీ స్కూల్లో హెచ్‌ఎమ్ టివిఎస్‌ఎస్‌ఎస్‌వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆటో యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రజాశక్తి - యానాం

స్థానిక న్యూ బస్టాండ్ శ్రీ వెంకటేశ్వర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పాల్గొని యాత్రికులకు ప్రసాదం వడ్డించారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావును ఆటో యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

హెల్మెట్ ధరించి ర్యాలీ చేస్తున్న పోలీసులు

రోడ్డు భద్రతపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

యానాం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సేవ పక్వాడా కార్యక్రమంలో భాగంగా సోమవారం రోడ్డు భద్రతపై, హెల్మెట్‌తో బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన రహదారుల గుండా ఈ ర్యాలీ సాగింది. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ప్రజలు సహకరించాలని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఎస్‌పి వరదరాజన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ అడలరసన్, ఎస్‌ఐలు పునీత్ రాజ్, కట్టా సుబ్బరాజు, ట్రాఫిక్ ఎస్‌ఐ శేరు నూకరాజు పాల్గొన్నారు.

డిజిటల్ బుక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లులోని మాజీ సర్పంచ్ గంద్రోతు సురేంద్ర ఇంటి వద్ద డిజిటల్ బుక్‌ను మాజీ ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీ జుట్టాఏడుకొండలు, జి.శ్యామ్, ఆర్‌టిఐ జిల్లా అధ్యక్షులు ఇంటి వీర్రాజు, చాగల్లు టౌన్ ప్రెసిడెంట్ బొర్రా రజిని, మండల అధ్యక్షులు మట్ట వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గోకవరం : వైసిపి అధినేత జగన్ పిలుపు మేరకు ఆ పార్టీ మండల అధ్యక్షులు పాటి రాంబాబు ఆధ్వర్యంలో గోకవరంలో సీనియర్ వైసీపీ నాయకులు దాసరి చినబాబు ఇంటి వద్ద వైసిపి డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అన్యాయానికి గురవుతున్న వైసిపి నాయకులు, కార్యకర్తల కోసం దీన్ని రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దాసరి చినబాబు, ఎంపిపి సుంకర శ్రీవల్లి, వైసిపి అధికార ప్రతినిధి గుల్లా ఏడుకొండలు, వైసిపి మండల అధ్యక్షుడు బిజ్జిరాజు, సర్పంచ్ రౌతు జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, PITHAPURAM
E.A.No.83/2025 in E.P.No.58/2019 in O.S.No.79/2006

Between:
Sri Surya Chandra Chits & Trading Company, rep. by its Managing Partner **Lokareddy Venkanna Dora**, Pithapuram ...Petitioner/DHr
and
Kurakula Vasantha Rayudu and 4 others ...Respondents/JDrs
To:
R4: Kalapu Srinivas, S/o. Ramalinga Swami, Typist, O/o. Executive Engineer, Y.I. Division, Peddapuram, Kakinada District.
R5: Nittala Chandra Sekhar, S/o. Ramakrishna Rao, Telugu Pandit, M.P.U.P. School, Katravulapalli, Jaggampeta Mandal, Kakinada District.

పై నెంబరు పిటిషన్ అమలుగ్రంథములో 4వ మరియు 5వ Respondents/JDRs అయిన మీకు శ్రీ కోర్టువారు ద్వారా నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది.06-10-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆరోజు ఉదయం **10.30** ని॥లకు మీరు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల పై పిటిషన్ అమలుగ్రంథము మీ పరోక్షమున తీర్మానించబడును.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

దాసరి రమేష్‌బాబు
అడ్వకేట్, డో.నెం.6-4-56/జి1, లయన్స్ క్లబ్ దగ్గర పిఠాపురం, సెల్: 8247063244

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, కాకినాడ
E.P.No.117/2024 in O.S.No.983/2019

Between:
పసుపులేటి జయలక్ష్మీ ...డిక్రీ హోల్డర్/వాది
And
1. పుప్పాల మంగాయమ్మ
2. పుప్పాల మదనబాబు
3. మార్ని అపర్ణ ...JDrs/Defendants

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తము JDrs తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షములో **ది.15-10-2025వ** తేదీన ఉదయం గం.10.30 ని॥లకు లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసిన వారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరములు

కాకినాడ జిల్లా, కాకినాడ తాలూకా సామర్లకోట స.బు.డి. జగ్గమ్మ గారి పేట శివారు హుస్సేన్‌పురం గ్రామ పంచాయతీలోని, హుస్సేనుపురం గ్రామములోని సర్వేనెం.132/1లోని, డోరునెం.2/96 గల ప్రస్తుతము డోరునెం.2-30రు గల ఇంటిని పడగొట్టి దాని ఖాళీ స్థలమునకు హద్దులు కొలతలు :
తూర్పు : రాజవీధి అ 26 లు
దక్షిణం : పుప్పాల వీర్రాజు ఇల్లు అ 97 లు
పడమర: మట్టపల్లి వారి భూమి అ 31 లు
ఉత్తరము: పుప్పాల రామమూర్తి గారి ఇల్లు అ 110 లు
పై హద్దుల మధ్య చ.గ.330ల ఖాళీ స్థలము వాటి యొక్క ఈజుమెంటరీ హక్కులు
DHr విలువ : రూ.10,00,000/-లు
అమీనా విలువ : రూ.22,34,375/-లు
మార్కెట్ విలువ : రూ.8,25,000/-
JDrs Value - Not given
(శ్రీకోర్టు వారి అనుమతితో)

పి.సూర్యనారాయణమూర్తి, అడ్వకేట్,
కాకినాడ సెల్: 9885665808,
తేది.29-9-2025 రాజమండ్రి.